ప్రజావాణి
ఎప్పటి వార్తలు
అప్పుడే...
5 PM

మన సమగ్ర
ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
సోమవారం , ఆగస్టు 17, 2026
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net

## నా రాజకీయ జీవితంలో గ్రూప్ -1 లాంటి స్కాం చూడలేదు:




**అమరావతి, ఆగస్టు 17 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్ -1 అక్రమాలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. (సోమవారం) ఏపీ అసెంబ్లీ లాబీల్లో తనను కలిసిన మీడియా ప్రతినిధులతో సీఎం చిట్‌చాట్ చేశారు. తన 50 ఏళ్ల రాజకీయ జీవితంలో గ్రూప్ -1 లాంటి స్కాం చూడలేదని వ్యాఖ్యానించారు. ఆ కుంభకోణంలో ఎంతోమంది మెరిట్ విద్యార్థులు బలి అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.డీఎస్సీలో మహిళా టీచర్లు ఎక్కువమంది ఉన్నారు..ఎల్లుండి సభలో అన్ని విషయాలు చర్చిస్తామని సీఎం పేర్కొన్నారు. డీఎస్సీలో మహిళా టీచర్లు ఎక్కువమంది ఉన్నారని ప్రస్తావించారు. విజయవాడలో ఉపాధ్యాయులు నిర్వహించిన ఆందోళనలో వారు బాగా మాట్లాడారని తెలిపారు. ఆత్మాభిమానంతోనే ఆత్మగౌరవం కాపాడుకునేందుకు అంతమంది టీచర్లు వచ్చారని అన్నారు. వారి ఆత్మగౌరవాన్ని వైసీపీ నేతలు దెబ్బతీస్తోండటంతో సహించలేక రోడ్డు ఎక్కారని చెప్పారు. మహిళా టీచర్లకు డీఎస్సీతో, ఆ ప్రక్రియతో ఓ ఎమోషనల్ బాండింగ్ ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.'కూటమి ప్రభుత్వం డీఎస్సీని బాధ్యతగా భావించింది. 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాం. ఈ పోస్టులకు 3,36,300 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకున్నారు. 148 రోజుల్లోనే డీఎస్సీ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తిచేశాం. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నో సంస్కరణలు పాఠశాలల్లో తీసుకువచ్చాం. టీచర్ రిక్రూట్‌మెంట్ చేయకుండా పాఠశాలలు అభివృద్ధి చెందవు. మహిళలకు డీఎస్సీలో 33శాతం రిజర్వేషన్ తీసుకువచ్చాం.

## 22-A పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే సహించబోం

**ఫిర్యాదుల కోసం ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్.**



హైదరాబాద్, ఆగస్టు 17 : సామాన్య ప్రజలను 22–ఎ పేరుతో ఇబ్బంది పెడితే సహించేది లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పడం, ఆయా సమస్యల్లో జాప్యం చేస్తే ఇకపై సహించబోమని వార్నింగ్ ఇచ్చారు. 22–ఎ భూములపై సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి (సోమవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫిర్యాదుల కోసం ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్.. రంగారెడ్డి, మేడ్చల్ - మల్కాజిగిరి, సంగా రెడ్డి, హైదరాబాద్ జిల్లాల అధికారులతో పలు కీలక అంశాలపై మంత్రి చర్చించారు. సబ్‌రిజిస్ట్రార్‌ల వారీగా ఆయా దరఖాస్తుల గురించి అధికారులతో మంత్రి మాట్లాడారు. ఫిర్యాదుల కోసం ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి..?, ఎప్పటి నుంచి పెండింగ్‌లో ఉన్నాయి? అని అధికారులను ప్రశ్నించారు. పెండింగ్ దరఖాస్తులను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో స్పష్టత ఇవ్వాలని ఆదేశించారు. 22–ఎలో భూమి ఉందనే కారణంతో దరఖాస్తును తిరస్కరించొద్దని హుకుం జారీ చేశారు.వాస్తవ పరిస్థితులపై సమగ్ర పరిశీలన చేయాలి..భూమి నిషేధిత జాబితాలోకి ఎందుకు వచ్చిందో రికార్డులు, వాస్తవ పరిస్థితులపై సమగ్ర పరిశీలన చేయాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. నిజమైన భూ హక్కుదారులకు న్యాయం చేస్తూనే ప్రభుత్వ భూములు, ఆస్తులను కాపాడాలని ఆదేశించారు. ప్రభుత్వ భూ ముల రక్షణ, ప్రజల హక్కుల విషయంలో నిర్లక్ష్యం చేస్తే తీవ్రం గా పరిగణిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

సొంత పార్టీపై కాంగ్రెస్ సీనియర్ నేత చిన్నారెడ్డి

## సంచలన ఆరోపణలు!

- గత ఎన్నికల్లో టికెట్ రాకపోవడంపై చిన్నారెడ్డి ఆగ్రహం
- డబ్బుల ఆశతో తనకు టికెట్ ఇవ్వలేదని ఆరోపణ
- వనపర్తిని సర్వనాశనం చేస్తున్నారని వ్యాఖ్య
- కాంగ్రెస్‌లో కొన్ని తప్పులు జరుగుతున్నాయని వెల్లడి



**హైదరాబాద్ :**కాంగ్రెస్ సీనియర్ నేత చిన్నారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో తనకు టికెట్ రాకపోవడానికి డబ్బు కారణమని ఆరోపించారు. వనపర్తిని సర్వనాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను అన్నీ భరిస్తూ పార్టీలో కొనసాగుతున్నానని చెప్పారు. లేదంటే మరో జీవన్‌రెడ్డిలా పార్టీకి దూరమయ్యేవాడినని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌లో కొన్ని తప్పులు జరుగుతున్నాయని అన్నారు. పార్టీకి అన్యాయం చేస్తున్న వారిని బయటకు పంపిస్తామని స్పష్టం చేశారు. 45 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ నిర్మాణం కోసం తాను ఎంతో కష్టపడ్డానని చిన్నారెడ్డి చెప్పారు. పార్టీ జెండాను ఎప్పుడూ మోయని వారికి టికెట్లు ఇచ్చారని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్‌లో ఉండి తర్వాత బీఆర్ఎస్‌లో చేరినవారు.. అక్కడ సంపాదించుకుని తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చారని అన్నారు. అలాంటి వారికి మళ్లీ టికెట్లు ఇవ్వడం సరికాదని అభిప్రాయపడ్డారు. 'ఇదా కాంగ్రెస్ పార్టీ? ఇదా రాజకీయం?' అంటూ ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా ఉండి ఉంటే వనపర్తికి మహర్దశ వచ్చేదని చిన్నారెడ్డి అన్నారు. తనకు అవకాశం ఇచ్చి ఉంటే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేవాడినని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు తనను తీవ్రంగా బాధిస్తున్నాయని తెలిపారు.

ఆలయంలో తొక్కిసలాట-

## ఏడుగురు మహిళా భక్తులు మృతి



**- అనేక మందికి గాయాలు**

**బిహార్ :**లఖిసరాయ్ జిల్లాలోని అశోక్ ధామ్ ఆలయం వద్ద తొక్కిసలాట జరగ్గా, ఏడుగురు భక్తులు చనిపోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. దీంతో ఆలయ ప్రాంగణంలో తీవ్ర గందరగోళ పరిస్థితి ఏర్పడింది. శ్రావణ మాసం మూడో సోమవారం (ఉత్తరాది లెక్కల ప్రకారం) కావడంతో భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. జలాభిషేకం చేయడానికి సుమారు 50,000 మంది భక్తులు తరలివచ్చినట్లు తెలుస్తోంది. అదే సమయంలో తొక్కిసలాట జరిగింది.అయితే తొక్కిసలాట అనంతరం భక్తులు ఒక్కసారిగా అరుస్తూ పరిగెత్తారు. ఈ క్రమంలో చాలా మంది భక్తులు ఒకరిపై ఒకరు పడి నలిగిపోయారు. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పరిపాలనా బృందం సహాయక చర్యలు చేపట్టింది. ప్రమాదంలో గాయపడిన వారందరిని వెంటనే స్థానిక ఆస్పత్రుల్లో చేర్పించారు. అదే సమయంలో మృతదేహాలను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతులంతా మహిళలనే తెలుస్తోంది.

## నటి అనసూయకు బిగ్ షాక్




**హైదరాబాద్, ఆగస్టు 17 :** ప్రముఖ నటి, యాకర్ అనసూయ భరద్వాజ్‌కు బిగ్ షాక్ తగిలింది. ఈ మేరకు బోరబండ పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకులు ఆమెపై కేసు నమోదు చేశారు. అనసూయపై బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి పలు విషయాలను కాషాయం పార్టీ నేతలు ప్రస్తావించారు. హిందూమతంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె వ్యాఖ్యలు కోట్లాదిమంది హిందువుల మనోభావాలను దెబ్బతీశాయంటూ ఫిర్యాదులో తెలిపారు.సోషల్ మీడియాలో మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అనసూయకు బీజేపీ నేతలు వార్నింగ్ ఇచ్చారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసిన అనసూ యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 'జై శ్రీరామ్' ముసుగులో కొందరు దాడులకు దిగుతున్నారంటూ అనసూయ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ పోలీస్ కేసుపై తగ్గేదేలేదని అనసూయ అంటున్నారు. తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని ఆమె స్పష్టం చేశారు. తన వ్యాఖ్యలతో దొంగలంతా బయటకు వస్తున్నారని.. ఈ విమర్శకులకు అనసూయ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

'సోనియా, రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్

## నమోదు చేయాలి

**వందేమాతరం వివాదం వేళ ఫిర్యాదు**




**న్యూఢిల్లీ :**కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాలపై తీవ్ర దుమారం రేగుతోంది. జాతీయ గేయం "వందేమాతరం" ఆలపనను అడ్డుకున్నారనే ఆరోపణలపై కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఖీ×= నమోదు చేయాలని కోరుతూ ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు అందింది. ఆగస్టు 15న ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ ఘటన జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. 'ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ హానర్ (సవరణ) బిల్లు, 2026' చట్టపరమైన నిబంధనలను పరిశీలించి, కాంగ్రెస్ నేతల ప్రవర్తనపై నిష్పాక్షికమైన, కాలపరిమితితో కూడిన దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులు కునాల్ వినాయక్, శుభ్ శర్మ ఆగస్టు 16న సంబంధిత ఢిల్లీ పోలీస్ స్టేషన్ హౌసుకు ఈ ఫిర్యాదు చేశారు.ఇందిరా భవన్‌లోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా గాంధీ, 'వందేమాతరం' గీతాలాపన కొనసాగడంపై అభ్యంతరం వ్యక్తం చేసే విధంగా సంజ్ఞలు చేశారని, అక్కడున్న వారితో మాట్లాడారని ఫిర్యాదుదారులు ఆరోపించారు. ఈ ఆరోపణలకు మద్దతుగా బహిరంగంగా ప్రచారంలో ఉన్న వీడియో ఫుటేజ్, మీడియా నివేదికలను పిటిషన్‌లో జతచేశారు. సమయంలో రాహుల్ గాంధీ, "మేము వందేమాతరం పాడటం లేదు" అని అన్నట్లుగా ఉన్న వీడియో ఫుటేజ్‌ను కూడా ఈ ఫిర్యాదులో ప్రస్తావించారు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆరోపిత సంజ్ఞలు, ప్రవర్తన వెనుక ఉన్న కచ్చితమైన ఉద్దేశం, ప్రయోజనంపై అధికార యంత్రాంగం విచారణ జరపాలని ఫిర్యాదులో కోరారు. జాతీయ గీతానికి అందుబాటులో ఉన్న శిక్షా రక్షణను జాతీయ గేయానికి కూడా విస్తరించాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థులు, పరిశ్రమలను కలిపే జాబ్ పోర్టల్..

## దేశంలోనే తొలిసారి




**మెదక్, ఆగస్టు 17:** దేశంలోనే మొదటిసారిగా పరిశ్రమలను విద్యార్థులను జాబ్ పోర్టల్ కనెక్ట్ చేస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. (సోమవారం) జిల్లాలోని మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలోని పారిశ్రామిక ప్రాంతంలో జాబ్ పోర్టల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో వెయ్యి పరిశ్రమలు ఉన్నాయని.. స్కిల్డ్ మ్యాన్ పవర్ అవసరం ఉందని అన్నారు. జిల్లా యంత్రాంగం, పరిశ్రమల యజమానులు కలిసి చేస్తున్న మంచి ప్రయత్నం ఇది అని చెప్పుకొచ్చారు. ఈ ప్రాంతంలో, దేశంలో నిరుద్యోగం పెద్ద సమస్యగా మారిందన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశాల్లో ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు.స్థానిక పరిశ్రమలకు కూడా ఉద్యోగులను, స్కిల్డ్ లేబర్‌ను అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యార్థులు కేవలం సాఫ్ట్‌వేర్ పైనే దృష్టి సారించకుండా... ఇంకా చాలా రంగాల్లో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. సింగరేణి ప్రాంతం మందమర్రిలో జర్మన్ నేర్పిస్తున్నామని.. వారిలో బీ2 లెవల్ వచ్చిందన్నారు. వారి కోసం రూ.25 లక్షల జీతం ఎదురుచూస్తోందని తెలిపారు. వీసా ఖర్చులను కూడా సగం వరకూ ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. విదేశాలకు వెళ్తే ఎన్నో కుటుంబాలు బాగుపడతాయని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

సోమవారం, ఆగస్టు 17, 2026
మన ప్రజావాణి తెలుగు దైలీ



# తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బి ఆర్ ఎస్ నాయకులు.

**నస్రుల్లాబాద్ ఆగస్టు 17 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండలం కేంద్రంలో సోమవారము తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం లో కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ మరియు రైతు బీమా పథకాలు ను రద్దు చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం హైకోర్టు తీర్పు సాకుతో పేదింటి ఆడబిడ్డల భరోసాను ఎత్తి వేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుంది కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ హైకోర్టులో కౌంటర్ వేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుంది తెలంగాణ ఆడబిడ్డల వారి తరుపున బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది. ఆడబిడ్డలు తులం బంగారం అడుగుతున్నందుకే పూర్తిగా కల్యాణ కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను ఎత్తు వేయాలని ఈ ప్రభుత్వం కుట్ర చేస్తుంది. ఈ పథకాలను రద్దు చేస్తే తెలంగాణ ఆడబిడ్డల తరఫున బిఆర్ఎస్ పార్టీ తరఫున ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలను అడుగడుగున అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో గోడిశెల నరసింహులు టేకుర్ల సాయిలు గంపల శంకర్ రమేష్ లక్ష్మణ్



కృష్ణ రాజు అక్తర్ భూమయ్య సాయగౌడ్ భాస్కర్ హరి సింగ్ బాబు మాడ లక్ష్మణ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అవగాహనతో అందంగా మారిన పస్రా పోలీస్ స్టేషన్ గోడ

**.సైబర్ క్రైమ్ నుంచి సమ్మక్క చిత్రం వరకు వినూత్న ప్రయోగం.**
**.పస్రా ఎస్సై తాజుద్దీన్.**

**ములుగు జిల్లా ప్రతినిధి శ్రీకాంత్(ప్రజావాణి)**
ప్రజల్లో అవగాహన పెంచేందుకు ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం పస్రా పోలీస్ స్టేషన్ వినూత్న ప్రయోగం చేసింది. పోలీస్ స్టేషన్ ఆవరణ గోడను రంగురంగుల చిత్రాలతో అలంకరించారు. ఈ చిత్రాలు ప్రస్తుతం స్థానికంగా, సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టామని ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. గోడపై సైబర్ క్రైమ్, డ్రగ్స్ నిర్మూలన, చైల్డ్ ప్రొటెక్షన్ వంటి అంశాలను చిత్రీకరించారు. పేరుతో ల్యాప్టాప్ తో మోసం చేస్తున్న దొంగ చిత్రం ఉంది. పేరుతో డ్రగ్స్ కు వ్యతిరేకంగా సిరంజి పగలగొడుతున్న చిత్రం ఉంది. చిన్నారుల రక్షణ కోసం రోడ్ సైన్ ను వేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ కు " అనే సందేశంతో చిత్రం ఉంది. మహిళా భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ చిత్రం వేశారు. తెలంగాణ పోలీస్ " లోగోను కూడా గోడపై చిత్రించారు. లోగో కూడా కనిపిస్తోంది. ఈ చిత్రాలన్నీ సామాన్య ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా




ఉన్నాయి. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఒక్కరూ ఈ చిత్రాలను తప్పనిసరిగా చూస్తున్నారు. చదువురాని వారికి కూడా చిత్రాల ద్వారా అవగాహన వస్తుందని స్థానికులు అంటున్నారు.
ఈ గోడకు అతిపెద్ద ప్రత్యేకత మరొకటి ఉంది.
గోడపై మేడారం సమ్మక్క-సారలమ్మ గద్దెల చిత్రాన్ని వేశారు.
గిరిజన సంప్రదాయానికి ప్రతీకగా ఈ చిత్రం నిలిచింది.
స్థానిక సంస్కృతిని పోలీసులు గౌరవించారని గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ స్టేషన్ అంటే భయం కాకుండా అవగాహన కేంద్రంగా మారిందని అంటున్నారు. యువత ఈ చిత్రాలను చూసి సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉంటున్నారు. తల్లిదండ్రులు పిల్లలతో కలిసి వచ్చి చిత్రాలను చూపిస్తున్నారు. డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన వస్తుందని అంటున్నారు. మహిళలు సహాయం గురించి తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రశంసిస్తున్నారు. పోలీస్ శాఖ ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని కోరుతున్నారు. పస్ర పోలీస్ స్టేషన్ గోడ ఇప్పుడు ఫోటోలకు కేంద్రంగా మారింది.
సోషల్ మీడియాలో ఈ ఫోటోలు వైరల్ గా మారుతున్నాయి.
"ఇదే నిజమైనఅంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.
అవగాహనే ఆయుధంగా పోలీసులు ప్రజలకు దగ్గరవుతున్నారని చెప్పడానికి పస్రా ఉదాహరణగా నిలుస్తోంది.

# వరదొచ్చినా నీళ్లు నిల్వ చేసుకోలేని దుస్థితి

**మహబూబ్‌నగర్ జిల్లా:** ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సకాలంలో కురవకపోవడంతో ఈ ఏడాది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అడపాదడపా వర్షాలు పడుతున్నా జలాశయాలు, చెరువులు పూర్తిస్థాయిలో నిండడం లేదు. మరోవైపు ఎగువ ప్రాంతాల నుంచి కృష్ణానదికి ఆలస్యంగానైనా భారీగా వరద చేరుతోంది. అయితే ఆ వరదను ఒడిసిపట్టుకుని సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించుకునేంత గా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నిల్వ సామర్థ్యం లేకపోవడం రైతులకు శాపంగా మారింది. వరద నీరు వస్తుందని సంబరపడేలోపే నిల్వ చేసుకునే అవకాశం లేక అది దిగువకు వెళ్లిపోతోంది. ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు ఉన్నప్పటికీ, అందుకు అనుగుణంగా జలాశయాలు, ఎత్తిపోతల పథకాలను పూర్తిస్థా యిలో అందుబాటులోకి తీసుకురాకపోవడంతో ప్రతి ఏటా ఇదే పరిస్థితి పునరావృతమవుతోంది. 190 టీఎంసీల వరద – 175.5 టీఎంసీలు దిగువకే : వర్షాభావ పరిస్థితుల్లో రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తున్న సమయంలో నారా



యణపూర్ డ్యామ్ నుంచి దిగువకు నీటిని విడుదల చేశారు. దీంతో కేవలం 18 రోజుల వ్యవధిలో జూరాల ప్రాజెక్టుకు దాదాపు 190 టీఎంసీల వరద నీరు చేరింది. అయితే ఇందులో ఏకంగా 175.5 టీఎంసీలు దిగువకు విడుదల చేయాల్సి వచ్చింది. మిగిలిన 14.5 టీఎంసీలలో 11.5 టీఎంసీలను నెట్టెంపాడు, భీమా–1, భీమా–2, కోయిలసాగర్ ప్రాజెక్టులు, వివిధ ఎత్తిపోతల పథకాలకు వినియోగించారు. మరో 3 టీఎంసీల నీరు మాత్రమే జూరాల ప్రాజెక్టులో నిల్వ ఉంది. భారీగా వరద వచ్చినా దాన్ని నిల్వ చేసుకునే పరిస్థితి లేకపోవడం ఉమ్మడి జిల్లా సాగునీటి పరిస్థితిని స్పష్టంగా తెలియజేస్తోంది. జలాశయాలు అందుబాటులోకి వస్తేనే భరోసా : ఎల్‌నినో వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితు లు ఎదురైనప్పుడు ముందుగానే నీటిని నిల్వ చేసుకునే జలాశయాలు ఉంటేనే రైతులకు కొంత భరోసా ఉంటుంది. నెట్టెంపాడు కింద గుడ్డెందొడ్డి జలాశయం నిల్వ సామర్థ్యాన్ని 1.20 టీఎంసీల నుంచి 15 టీఎంసీలకు పెంచే ప్రతిపాదన ఉంది. తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం కింద మల్లమ్మకుంట నిర్మాణానికి భూసేకరణ చర్యలు కొనసాగుతున్నాయి. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద నార్లాపూర్, ఏదుల, వట్టెం, కర్వెన, ఉదండాపూర్ రిజర్వాయర్లు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే సుమారు 58.4 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుంది. ఎక్కడికక్కడ రిజర్వాయర్లు, జలాశయాలు అందుబాటులోకి వస్తేనే భవిష్యత్తులో సాగునీటి అవసరాలను తీర్చేందుకు అవకాశం ఉంటుంది. ఐదు నెలలు వరద ఉంటేనే సాగునీరు : ఉమ్మడి జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురిసి, కృష్ణానదిలో సుమారు ఐదు నెలలపాటు నిరంతర ప్రవాహం కొనసాగితేనే ఆయకట్టుకు సాగునీరు అందించే పరిస్థితి ఉంది. మిగిలిన కాలంలో నీటి లభ్యత తగ్గిపోవడంతో రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. కేటాయింపులు ఉన్నా వినియోగం అంతంతే : వివిధ ప్రాజెక్టులకు ప్రభుత్వం నీటి కేటాయింపులు చేసినప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. జూరాలకు 17 టీఎంసీలు, నెట్టెంపాడుకు 21 టీఎంసీలు, భీమా–1, భీమా–2కు కలిపి 20 టీఎంసీలు, కోయిలసాగర్‌కు 3.9 టీఎంసీలు, కేఎల్ఐకి 40 టీఎంసీలు, ఆర్డీఎస్ కింద 15.9 టీఎంసీల కేటాయింపులు ఉన్నాయి.

# పేరు మార్చినంత సులువుగా హాస్పిటల్ కట్టిన చరిత్రను మార్చలేవు

ఆలోచన, ఆచరణ కేసీఆర్‌ది అయితే.. ప్రచారం కాంగ్రెస్‌ది అన్నట్లు ఉందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు రేవంత్ రెడ్డి నియామక పత్రాలు ఇచ్చినట్టే.. కేసీఆర్ ప్రారంభించిన టిమ్స్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవాల పేరుతో కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటోందని విమర్శిం చారు. సనత్‌నగర్‌లోని టిమ్స్ హాస్పిటల్ ప్రారంభోత్సవంపై ఆయన స్పందించారు. డేట్లు, డెడ్‌లైన్లు మార్చుకుంటూ పోయి, చివరకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తున్న దవాఖానలో కూడా పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురాకపోవడం శోచనీయమన్నారు. వెయ్యి కోట్ల రూపాయలతో నిర్మించిన హాస్పిటల్‌ను కేవలం ఓపీ సేవలకే పరిమితం చేయడం సిగ్గుచేటన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పేరు మార్చినంత సులువుగా హాస్పిటల్ కట్టిన చరిత్ర మార్చలేవన్నారు. హైదరాబాద్‌కు మూడు వైపులా మూడు టిమ్స్ హాస్పిటల్స్ (అల్వాల్, సనత్‌నగర్, ఎల్బీనగర్) ఏర్పాటు చేసి, పేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలన్నది కేసీఆర్ ఆలోచన. కరోనా తర్వాత భవిష్యత్ అవసరాలను దృష్టిలో



పెట్టుకుని, వందేళ్ల ముందు చూపుతో కేసీఆర్ రూపకల్పన చేశారన్నారు. 2022 ఏప్రిల్ 26న ఒకేరోజు మూడు ప్రభుత్వ మల్టీ స్పెషాలిటీ దవాకానలకు శంకుస్థాపన చేసి చరిత్ర సృష్టించారు. ప్రణాళిక కేసీఆర్‌ది.. శంకుస్థాపన కేసీఆర్‌ది.. నిధులు విడుదల చేసింది కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందిఒక్కో ఆసుపత్రి వెయ్యి పడకల సామర్థ్యంతో తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పేరుతో నిర్మించే మూడింటి నిర్మాణానికి రూ.2,679 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో శరవేగంగా సాగిన పనులు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నత్తనడకన సాగాయి. సకాలంలో పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. మూడున్నరేళ్ల సుదీర్ఘ కాలంలో పూర్తిస్థాయి సదుపాయాలు కల్పించకుండా, కేవలం ప్రచారం కోసం నేడు ౧×మీా సనత్‌నగర్‌ను ప్రారంభిస్తున్నారు. కనీసం హాస్పిటల్‌కు నీటి సరఫరా కూడా కల్పించలేదు అంటే పేదల వైద్యం పట్ల వీరికి ఉన్న శ్రద్ధ ఏమిటో అర్థం అవుతుంది. సేవలు అందించాలి కేసీఆర్ పూర్తి ఉచితంగా ఉచితంగా వైద్య సేవలు అందించాలికేసీఆర్ పూర్తి ఉచితంగా వైద్య సేవలు అందించాలని ఆలోచిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పేదల నుంచి ఫీజులు వసూలు చేయాలని నిర్ణయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కండ్లు తెరవండి. కేసీఆర్ ఎంతో ముందుచూపుతో మొదలు పెట్టిన టిమ్స్, వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పేదల నుంచి ఎలాంటి రుసుము వసూలు చేయకుండా పూర్తి ఉచితంగా వైద్య సేవలు అందించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

# యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని, నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించిన

**మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి BLR**



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 17**
ఐజజ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ
కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపాటి నవీన్ కుమార్
మిర్యాలగూడ 1టౌన్ ప్రెసిడెంట్ కోడిరెక్క ఇంద్ర కుమార్
లిమిర్యాలగూడ మండల అధ్యక్షులు గుండు నరేందర్
లిదామరచర్ల మండల అధ్యక్షులు నాగు నాయక్
వేములపల్లి మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి
ఈ సందర్భంగా వారు యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని, స్వామివారికి స్వయంగా ప్రత్యేక పూజలు మరియు అర్చనలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మిర్యాల గూడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే కి మరియు నాయకులకు అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం వేదపండితులు వారికి వేదాశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎం ఆర్ ఓ కార్యాలయం ముందు మురుగునీటి తిష్ట.





**మన ప్రజావాణి. మంతని ప్రతినిధి.**
మంతని పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు మురుగునీరు భారీగా నిలిచిపోవడంతో ప్రజలు బాటసారిలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కార్యాలయానికి వచ్చే అధికారులు సిబ్బందితోపాటు బాటసారులు వాహనదారులు ఈ మురుగునీటి ముందు నుండి రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఉంది మురుగునీరు రోజుల తరబడి నిలిచి ఉండడంతో దుర్వాసన వెదజల్లు తుంది దోమలు ఈగలు మృతి చెంది పరిసరాల్లో పారిశుద్ధ్య సమస్య తలెత్తే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు వాహనాలు వెళ్ళే సమయంలో మురుగునీరు చుట్టుపక్కల వారికి చిమ్మడంతో ఇబ్బందులు కలుగుతున్నాయని వాపోతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురుగునీటి సమస్య లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు

# మైలారం లో రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం.



**నసురుల్లాబాద్ ఆగస్టు 17 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల పరిధిలో సోమవారముమైలారం గ్రామ శివారులో వెలసిన శ్రీ రాజరాజేశ్వరి స్వామి ఆలయంలో శ్రావణ మొదట సోమవారం సందర్భంగా మైలారం గ్రామానికి గ్రామస్తులు అందరు కలిసి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అన్నదానం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ఆలయ పూజారి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నస్రుల్లాబాద్ మండలంలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు... నాగమ్మకు ప్రత్యేక పూజలు.



**నసురుల్లాబాద్ ఆగస్టు 17 (ప్రజావాణి)**
నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో నాగుల పంచమి వేడుకలు సోమవారము భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు పంచమిని పురస్కరించుకొని. హనుమాన్ మందిర్ ఆలయం శ్రీ నాగ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో నాగమ్మ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకొని నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com